
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



పల్నాడు జిల్లా వార్తలు

5

శుక్రవారం 6 జూన్ 2025



ఉష్ణోగ్రత (అంచనా) 6-6-2025	గరిష్టం	కనిష్టం
గుంటూరు	40	28
తెనాలి	40	28
నరసరావుపేట	39	27
బాపట్ల	38	29
రెంటచింతల	40	28
చీరాల	38	29





మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



ప్రతిజ్ఞ చేస్తున్న రాజధాని ప్రాంత రైతులు, అధికారులు

ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్

పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత. పర్యావరణాన్ని పరిరక్షించడంలో దేశానికే ఏపీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి 50శాతం పచ్చదనం ఉండేలా చర్యలు తీసుకుంటాం. వచ్చే పర్యావరణ దినోత్సవం నాటికి రాష్ట్రంలో 5.58 కోట్ల మొక్కలు పెంచాలని సంకల్పించాం. ప్రస్తుతం గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికి సవాల్ విసురుతోంది. వర్షాలు తగ్గిపోయాయి. భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. సాగు ప్రమాదంలో పడింది. ఫ్లోరైడ్ పెరిగి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ఈ ప్రమాదాల నుంచి బయటపడేందుకు ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలి.

-ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి.. ఆహ్లాదం

- సుందర నగరంగా రాజధాని
- పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత
- ప్రతిఒక్కరూ పది మొక్కలు నాటి.. పెంచాలి
- ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో సీఎం చంద్రబాబు
- డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌తో కలసి రాజధానిలో మొక్కలు నాటిన ముఖ్యమంత్రి



రాజధాని ప్రాంతం అనంతవరంలో మొక్కలు నాటుతున్న సీఎం చంద్రబాబు, చిత్రంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు

తుళ్లూరు, గుంటూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): 'దేవతల రాజధానిగా విలసిల్లి ప్రస్తుతం ఆంధ్రుల రాజధాని అయిన అమరావతి భవిష్యత్‌తరాలకు దిక్సూచిగా మారుతుంది. ప్రజా రాజధాని అమరావతిని ఆహ్లాదంగా.. సుందర నగరంగా తీర్చిదిద్దుతాం. మియావాకీ తరహా గార్డెన్లు, చైనా, కొరియా, జపాన్ వంటి దేశాల మొక్కలను పెంచి పచ్చదనంతో రాజధానిని నింపుతాం..' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం తుళ్లూరు మండలం అనంతవరంలో జరిగిన వన మహోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌తో కలిసి ఏడీసీఎల్ పార్కులో చంద్రబాబు మొక్కలు నాటారు. అనంతరం సభా వేదిక వద్ద పర్యావరణ పరిరక్షణ నిమిత్తం కాలుష్య మండలి ఏర్పాటు చేసిన స్టాళ్లలోని చేనేత వస్త్రాలతో, అరటి బోదెలతో రూపొందించిన ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తులను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనంతవరం హైస్కూలులో పదో తరగతి చదువుతున్న బాలిక భూక్యా మాలతి సభికులతో పర్యావరణ పరిరక్షణపై ప్రమాణం చేయించింది. నల్లమల అడవుల్లో 2 లక్షల ఎకరాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసి కోట్ల సంఖ్యలో విత్తన బంతులను వేసిన అంకారావును ఘనంగా సన్మానించారు. అదే వేదికపై ఆయనను రాష్ట్ర అటవీశాఖ సలహా దారుగా నియమిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. సభలో ముఖ్య మంత్రి ప్రసంగిస్తూ రాష్ట్ర విస్తీర్ణంలో 30.05 శాతం పచ్చదనం ఉందని 2047 నాటికి 50 శాతానికి తీసుకెళ్లడం లక్ష్యంగా పెట్టుకు న్నామన్నారు. ఇందుకోసమే సీడ్ రాఖీ కార్యక్రమంలో ఏటా మహి ళలు తమ అన్నదమ్ముల నక్షత్రాలకు చెందిన మొక్కల విత్తనాలతో తయారుచేసిన సీడ్ రాఖీలను కట్టాలని కోరారు. వాటిని నాటి తమకు రక్షణ కల్పించినట్లే ఆ మొక్కలకు కూడా సంరక్షణ కల్పించాలని కోరాలన్నారు. తద్వారా మొక్కల పెంపకంలో మహిళలు కీలక భూమిక పోషించాలన్నారు.

● కోటి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం

ఒక్క రోజే కోటి మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందాన్నిస్తోందని చంద్రబాబు తెలిపారు. తడి పొడి చెత్తను వేరు చేసి తడి చెత్తను ఇంట్లోనే కంపోస్టుగా వినియోగించుకుంటూ టెర్రస్, కిచెన్ గార్డెనింగ్ చేస్తే మంచిదన్నారు. మిగిలిన పొడి వ్యర్థాలను రీసైక్లింగ్, రీయూజబుల్ పద్ధతుల్లో పునర్వినియోగించుకుని కాలుష్యాన్ని నియంత్రించవచ్చన్నారు.

అంకారావులాగా మొక్కలు నాటతా: పవన్‌కల్యాణ్

ఫారెస్ట్ మ్యాన్ కొమెర అంకారావు కృషిని, సంకల్పాన్ని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కొనియాడారు. నల్లమల

(మిగతా 6లో)



స్టాల్స్‌లో వస్తువులను పరిశీలిస్తున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్

వనమహోత్సవంలో భాగంగా వినుకొండ జూనియర్ కాలేజ గ్రౌండ్‌లో మొక్కలు నాటుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు



వన..మహోత్సాహం

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లావ్యాప్తంగా వనమహోత్సవం ఉత్సాహంగా జరిగింది. గ్రామ స్థాయి నుంచి మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున మొక్కలు నాటారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడతాం అంటూ ప్రతిజ్ఞ చేశారు. వినుకొండలో జరిగిన కార్యక్రమంలో చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, నరసరావుపేటలో పరేడ్‌గ్రౌండ్స్‌లో అటవీశాఖ అధికారులతో కలిసి కలెక్టర్ అరుణ్‌బాబు మొక్కలు నాటారు.

-నరసరావుపేట, వినుకొండ(ఆంధ్రజ్యోతి)



సీసీ రోడ్డు



కాలువల నిర్మాణం

తీరనున్న బిల్లుల బాధలు

- 'ఉపాధి పథకం' బకాయిల చెల్లింపునకు ఏర్పాట్లు
- మూడు జిల్లాలో రూ.166.46 కోట్లు పెండింగ్
- కేంద్రం నుంచి నిధులు విడుదల

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి):

అప్పులు చేసి మరీ ఉపాధి హామీ పథకం పనులు చేసిన వారికి బిల్లుల బాధలు తీరనున్నాయి. బిల్లులు చెల్లింపునకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. వారం రోజుల్లో బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఉపాధి పథకం కింద సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, నీటి తొట్లు వంటి పను లను పల్లెల్లో పెద్ద ఎత్తున చేశారు. పనులు పూర్తిచేసి 8 నెలలు గడిచిపోయాయి. పాడి రైతులు నిర్మించుకున్న గోకులాలకు కూడా బిల్లులు చెల్లించ లేదు. పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ఉపాధి హామీ పథకం కింద చేసిన పనులకు సూమారు రూ.166.46 కోట్ల విలువైన బిల్లులు చెల్లించేందుకు ఏర్పా ట్లు చేస్తున్నారు.

పల్లె పండుగ పథకం ప్రారంభంలో వారం వారం బిల్లుల చెల్లింపులు

(మిగతా 6లో)



6

స్క్రూటినీలు.. రూ.లక్షల వసూళ్లు

- దళారీ పాత్ర పోషిస్తున్న అకౌంటెంట్‌లు
- స్క్రూటినీ వేయించేది, సెటిల్ చేసేది వాళ్లే
- లావాదేవీలు పరిశీలనతో కలెక్షన్లు

ఏఎన్‌యూ దూరవిద్య డిగ్రీ పరీక్ష ఫలితాల విడుదల

లెదర్ పార్కుకు.. స్థల పరిశీలన

- వినుకొండలో వెంకుపాలెం.. నకరికల్లులో గుండ్లపల్లికి తైవాన్ బృందం
- ఆసక్తి చూపుతున్న ప్రైమ్ ఏషియా కంపెనీ యూఎస్‌ప ప్రతినిధులు

వినుకొండటౌన్, నకరికల్లు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లాలో లెదర్‌పార్కు ఏర్పాటుకు శరవేగంగా అడుగులు పడుతున్నాయి. తైవాన్ దేశానికి చెందిన ప్రైమ్ ఏషియా(యూఎస్‌ఏ) కంపెనీ లెదర్‌పార్కు ఏర్పాటుకు ఆసక్తి చూపుతోంది. ఈ క్రమంలో ఆ కంపెనీ ప్రతినిధులు వినుకొండ మండలంలోని వెంకుపాలెం, నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామంలో పర్యటించి భూములను పరిశీలించారు. వెంకుపాలెం సమీపంలోని సర్వే నెంబరు 1లో సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలోని ప్రభుత్వ భూమిని, గుండ్లపల్లిలో సర్వే నెంబరు 702లో భూముల్ని ఈ బృందంలోని అమెరికన్ వనరుల ఉపాధ్యక్షుడు ఇన్‌షేర్, లెదర్‌పార్కు లీడర్ బ్రైన్లీ, ప్రాజెక్టు మేనేజర్ జేమ్స్‌లకు స్థానిక అధికారులు చూపారు. ఆయా భూముల బ్లూప్రింట్‌తో పాటు నీటి వనరులు తదితరాల గురించి కంపెనీ ప్రతినిధులు అధికా రుల నుంచి వివరాలు తీసుకున్నారు. వెంకుపాలెం సమీపంలోని సింగర చెరువు నీటిని విని యోగించుకోవచ్చని తహసీల్దారు సురేష్ నాయక్, సర్వేయర్ చండీరాణీ చెప్పారు. గుండ్లపల్లిలోని

(మిగతా 6లో)



వినుకొండకు సమీపంలోని వెంకుపాలెం వద్ద స్థలాన్ని పరిశీలిస్తున్న లెదర్ పార్కు కంపెనీ ప్రతినిధులు

అట్టహాసంగా ప్రమాణం

- జీడీసీసీబీ, డీసీఎంఎస్ ఛైర్మన్ల బాధ్యతల స్వీకారం
- రైతులకు అన్ని విధాల సహకారం : మక్కెన మల్లికార్జునరావు
- రైతుబిడ్డగా సేవ చేస్తా : వడ్రాణం హరిబాబు



జీడీసీసీ బ్యాంకు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న మక్కెన మల్లికార్జునరావు



డీసీఎంఎస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న వడ్రాణం హరిబాబు

గుంటూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు, గుంటూరు జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీల పాలకవర్గాలు గురువారం కొలువుదీరాయి. డీసీసీబీ, డీసీఎంఎస్ ఛైర్మన్లుగా మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, వడ్రాణం హరిబాబు ప్రమాణ స్వీకారం చేశారు. మక్కెన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు సమక్షంలో గుంటూరు బ్రాడీపేటలోని ఎన్టీఆర్ సహకారభవన్‌లో, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ సమక్షంలో కోర్టు రోడ్డులోని డీసీఎంఎస్ కార్యాలయంలో వడ్రాణం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారిని మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. మక్కెన మాట్లాడుతూ రైతు బిడ్డ అయిన తాను రైతులకు అన్ని విధాలా అండగా నిలుస్తానన్నారు. గతంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి, ఎంతటి వారినైనా వదిలేదిలేదన్నారు. జీడీసీఎంఎస్ ఛైర్మన్‌గా రైతులకు సేవచేస్తా అని వడ్రాణం హరిబాబు తెలిపారు. రైతులకు సకాలంలో ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు గిట్టుబాటు ధరకు అందించేలా చర్యలు తీసుకుంటానన్నారు.



పరేడ్ గ్రౌండ్.. యోగామయం

- సామూహికంగా ఉద్యోగుల ఆసనాలు
- జీవితంలో యోగాను ఓ భాగం చేసుకోవాలన్న కలెక్టర్, ఎస్పీ

నరసరావుపేట కల్చరల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం కలెక్టర్ వద్ద పరేడ్ గ్రౌండ్ మొత్తం యోగామయంగా మారింది. జిల్లాలోని ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, టీచర్లు, వైద్య ఆరోగ్య, పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులతో పా టు ఉద్యోగులు పెద్దసంఖ్యలో తరలివచ్చి యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబులు సామూహిక యోగాలో పాల్గొన్నారు. అ నంతరం కలెక్టర్ మాట్లాడుతూ మే 21న జరిగే యోగాంధ్రను పురస్కరించుకుని చేపడుతున్న కార్య క్రమాలతో యోగాపై ప్రజల్లో అవగాహన పెరిగిందన్నారు. యోగా అనేది కేవలం నెల రోజుల కార్యక్రమం గా భావించకుండా ప్రతి ఒక్కరూ జీవితంలో ఓ భాగంగా మార్చుకుని రోజు కనీసం అరగంట పాటు ఆస నాలు వేయాలని చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ పనికి యంత్రాలు వినియోగిస్తుండటంతో మనకు యోగా దూరమైందన్నారు. ఎస్పీ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడుకున్న జీవన విధానమే యోగా అన్నారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.



యోగా ఆసనంలో పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, పల్నాడు 2025 నమూనాలో యోగాసనాలు

తీరనున్న బిల్లుల బాధలు

(5వ పేజీ తరువాయి)

జరిగాయి. మొదటి రెండు వారాలు చెల్లింపులు సక్రమంగా జరిగాయి. బిల్లులు వెనువెంటనే వస్తాయనే ఆశతో పెద్ద ఎత్తున పనులు చేశారు. పల్నాడు జిల్లాలో రూ.90.49 కోట్లు, బాపట్ల జిల్లాలో రూ.62.18, గుంటూరు జిల్లాలో రూ.13.79 కోట్లు బిల్లుల బకాయిలున్నాయి.

గోకులాల బిల్లుల పరిస్థితి అలానే ఉంది. పల్నాడు జిల్లాలో 702, బాపట్ల జిల్లాలో 691, గుంటూరు జిల్లాలో 383 షెడ్ల నిర్మాణం చేపట్టారు. వీటిలో పల్నాడులో 513, బాపట్లలో 539, గుంటూరులో 259 పూర్తి అయినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. మిగిలిన షెడ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. విడతల వారీగా బిల్లులు చెల్లింపులు లేకపోవడంతో షెడ్ల నిర్మాణాలను పాడి రైతులు నిలిపివేశారు. అధిక శాతం షెడ్లు నాలుగు నుంచి ఆరు పశువుల యూనిట్ల నిర్మాణం చేపట్టారు. దాదాపు మూడు జిల్లాల్లో రూ.19 కోట్ల వరకు బిల్లులు చెల్లించాల్సి ఉన్నట్లు ఉపాధి హామీ అధికారుల లెక్కలు తెలియజేస్తున్నాయి. గోకులాల బిల్లులు కూడా త్వరలోనే చెల్లించనున్నారు.

లెదర్ పార్కుకు స్థల పరిశీలన

(5వ పేజీ తరువాయి)

వనరుల గురించి తహసీల్దారు పుల్లారావు, డీటీ కొండారెడ్డి, సర్వేయర్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ తోట సిద్ధయ్య, వీఆర్వో కొండ కంపెనీ ప్రతినిధులకు వివరించారు.

2027లో ఉత్పత్తి ప్రారంభం..

ఆరు మిలియన్ డాలర్లతో(రూ.520 కోట్లు) స్థాపించి 2027లో ఉత్పత్తి ప్రారంభిస్తామని బ్రైస్లీ తెలిపారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 2026 లెదర్ పార్కును ఏర్పాటు చెయ్యాలనే ఉద్దేశంతో ఉన్నామన్నారు. తొలుత తమిళనాడులో ఏర్పాటు చెయ్యాలని అనుకున్నామని, అయితే ఆంధ్రప్రదేశ్‌లో వనరులు అధికంగా ఉండడంతో ఇక్కడకు వచ్చామన్నారు. ఇక్కడ కంపెనీలో 2500 మంది ఉపాధి లభిస్తుందన్నారు. ఇండియా, బంగ్లాదేశ్ పారిశ్రామిక మేనేజర్ లెనిన్ మాట్లాడుతూ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు లెదర్‌పార్కుపై ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారన్నారు. కంపెనీ ప్రతినిధులు సంతృప్తి మేరకు 100 శాతం వినుకొండకు లెదర్ పార్కు వస్తుందన్నారు. వీరి వెంట కంపెనీ గైడ్ గోపాలకృష్ణ, ఎమ్మెల్యే పీఏ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

అమరావతి.. ఆహ్లాదం

(5వ పేజీ తరువాయి)

అటవీ పరిరక్షణ కోసం మూడు దశాబ్దాలుగా అలుపెరగకుండా పని చేస్తున్న కొమ్మిర అంకారావు లాంటివ్యక్తి జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. అంకారావు గురించి తెలుసుకుంటున్న కొద్దీ ఆసక్తికరంగా ఉందని చెప్పారు. ఆయనకులాగా తాను కూడా కోటి మొక్కలు నాటాక సగర్వంగా మాట్లాడతానని చెప్పారు. ఈ ఏడాది కోటి మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకుంటానన్నారు. ప్రకృతి పరిరక్షణ, పర్యావరణంపై అవగాహన కలిగిన గొప్ప వ్యక్తి చంద్రబాబునాయుడన్నారు. నీరు-చెట్టు వంటి పనులు చంద్రబాబు హయాంలో విజయవంతంగా జరిగాయన్నారు. కార్యక్రమంలో మంత్రులు పొంగూరు నారాయణ, కందుల దుర్గేశ్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ కృష్ణయ్య, ఏడీసీ ఛైర్‌పర్సన్ లక్ష్మీ పార్థసారథి, అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, పీసీసీఎఫ్ ఏకే.నాయక్, ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవతేజ, రాజధాని గ్రామాల రైతులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.35 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	121, 129, 140
చికెన్ విత్ స్కిన్(కిలో)	228.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	238.00

స్క్రూటినీలు.. రూ.లక్షల వసూళ్లు



● దళారీ పాత్ర పోషిస్తున్న అకౌంటెంట్‌లు
● స్క్రూటినీ వేయించేది, సెటిల్ చేసేది వాళ్లే
● లావాదేవీలు పరిశీలనతో కలెక్షన్లు

గుంటూరు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): వాణిజ్య సంస్థలపై స్టేట్ గూడ్స్ అండ్ సర్వీసు ట్యాక్స్ వేస్తున్న స్క్రూటినీలు ఆ శాఖలో కొంతమంది అధికారులకు, దళారులకు రూ. లక్షలు కురిపిస్తున్నాయి. కొంతమంది అకౌంటెంట్‌లు మధ్యవర్తుల ముసుగు ధరించి అధికారులకు చెప్పి స్క్రూటినీలు వేయించి.. వాళ్లే సెటిల్‌మెంట్ చేస్తూ అనతి కాలంలోనే భారీ మొత్తంలో నగదు పోగేసుకొంటున్నారు. తమ పరంపై ఎక్కడ స్క్రూటిని వేస్తారోనని వ్యాపార వేత్తలు హడలిపోతున్నారు. ముఖ్యంగా పురుగు మందులు, ఎరువులు, విత్తనాలు, బులియన్, పత్తి, మిర్చి వంటి వ్యాపారాలు చేసే వరంలే వీళ్ల టార్గెట్. ఒకేసారి ఐదు నుంచి పదేళ్ల వ్యాపార లావాదేవీలకు సంబంధించి రికార్డులు అడుగుతున్నారు. ఇక్కడ ఆర్‌సీ ఉంటే వేరే ఊరిలో ఉన్న ఎస్‌జీ ఎస్‌టీ ఆఫీసులో స్క్రూటినీ వేస్తున్నారు. ఒకటికి పది సార్లు ఆఫీసుల చుట్టూత తిప్పించుకొంటూ క్రమంగా వ్యాపార వేత్తలే లొంగి వాళ్లతో రాజీ బేరానికి వచ్చేలా చేసుకొంటు న్నారు. ఆదాయాన్ని బట్టి 10 శాతం వరకు డిమాండ్ చేస్తూ అందిన కాడికి వెనకేసుకొంటున్నారు.

గుంటూరులో ఇలా..

వివిధ రకాల వ్యాపారాలకు గుంటూరు జిల్లా పెట్టింది పేరు. పత్తి జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లులు ఇక్కడ ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. మిర్చి ఎగుమతి పరంలు 385 వరకు ఏర్పాటయ్యాయి. దేశ, విదేశా లకు మిర్చి ఎగుమతి జరుగుతుంది. వీళ్ల టర్నోవరే ఏడాదికి రూ. 6 వేల కోట్లకు పైగానే ఉంది. బంగారు, వజ్రాభరణాల దుకాణాలు, షో రూంలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. పురుగు మందులు, ఎరువులు, విత్తనాలు అయితే ఇక్కడి నుంచి వేరే జిల్లాలే కాకుండా రాష్ట్రాలకు కూడా ఎగుమతి జరుగు తుంటాయి. కొన్ని పరంలు అయితే బ్యాంకు రుణాలు ఎక్కువ మొత్తంలో పొందేందుకు ఆదా యం ఎక్కువగా చూపిస్తుంటాయి. జీఎస్టీ వచ్చిన తర్వాత బిల్లుల్లోనే అంతా వచ్చేస్తుంది. ఇక్కడికి వచ్చే సరుకులపై ఐజీఎస్‌టీ జోడించి వస్తుంది. ఇక్కడ నుంచి విక్రయించే వాటిపైనా ఎస్‌జీఎస్‌టీ పడుతుంది. సర్వీసు సెక్టార్ లోనూ జీఎస్‌టీ వసూలు చేస్తారు. సేవా రంగంలో 18 శాతం వరకు జీఎస్‌టీ ఉంటుంది. కొన్ని సరుకులపై ఐదు శాతం పైగానే జీఎస్‌టీ వసూలు చేస్తారు.

వసూళ్లు తగ్గడంతో..

ఎలక్ట్రానిక్ విధానంలో ఇన్‌వాయిస్, వేబిల్లులు వచ్చిన తర్వాత చాలా వరకు వసూళ్లు తగ్గిపోవడంతో ఇప్పుడు జీఎస్‌టీ అధికారుల కన్ను స్క్రూటినీలపై పడింది. తొలుత ఆ శాఖలోని కింది స్థాయి ఉద్యోగి ఫోన్ చేసి.. వారి పరంపై పెద్ద స్క్రూటినీ పడబోతుందని, ఫలాన ప్రాంతానికి వచ్చి సెటిల్ చేసుకోమని చెబుతాడు. ఇటీవల కాలంలో పట్నంబజారు పరిసర ప్రాంతాల్లో ఇద్దరు వ్యాపారవేత్తలకు ఇలానే ఫోన్‌కాల్స్ వచ్చాయి. ఈ క్రమంలో ఫలాన నంబరుకు డబ్బులు పంపించమంటున్నారు. ఎవరైతే వాళ్ల దారిలోకి రారో అప్పుడు స్క్రూటినీ వేస్తున్నారు. ఇక్కడ ఆర్‌సీ ఉన్న వాళ్లకి వేరే ఊరికి రమ్మంటారు. కొన్ని సందర్భాల్లో పదేళ్ల క్రితం జరిగిన లావాదేవీలకు సంబంధించిన పత్రాలు కూడా అడుగుతున్నారు. ఈ స్క్రూటినీని ఒక పట్టాన తెగతెంచరు. ఆ వ్యాపారి తమ వద్దకు వచ్చేలా చేసుకొనేందుకు రెండు నెలలకు పైగానే ఫలాన ఇన్‌వాయిస్ తేడాగా ఉంది. అది తీసుకుర మ్మంటూ ఫోన్లు చేస్తుంటారు. మొత్తం ఆ వ్యాపారి ఎంత రేటుకు సరుకులు కొనుగోలు చేశారు, ఎంతకు విక్రయించారు, ఆదాయం ఎంత వచ్చిందనేది తేలుస్తారు. రూ. కోటి ఆదాయం వచ్చిందంటే 10 శాతం వరకు నగదు డిమాండ్ చేస్తారు. ఈ క్రమంలో కొంతమంది అకౌంటెంట్‌లు దళారీ పాత్ర పోషించి అంత ఇచ్చుకోలేడని చెప్పి కొంత తగ్గించమంటారు. ఇలా ఒక అంకెని ఖరారు చేసి ఎవరికి వాళ్ల పంచుకొంటారు. కొంతమంది అధికారులతో బాగా పరిచయం ఉన్న వాళ్ల కూడా ఈ వ్యవహారంలో బాగానే లాభ పడుతున్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

రూ.33.50లక్షల విలువైన బంగారు, వెండి స్వాధీనం

నరసరావుపేట లీగల్, జూన్ 5, (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా పరిధిలో కొంతకాలంగా ఏడు చోరీలకు పాల్పడిన ప్రకాశం జిల్లా దర్శి మండలం పోతవరం గ్రామానికి చెందిన నిందితుడు నాగమల్లేశ్వరరావును గురువారం అరెస్టు చేసినట్లు పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు తెలిపారు. నిందితుడి నుండి రూ.33.50 లక్షల విలువైన 380 గ్రాముల బంగారం, ఆరు కేజీల వెండి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. నిందితుడు మద్యం, క్రికెట్ బెట్టింగ్‌లకు అలవాటు పడినట్లు తెలిపారు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలున్నట్లు చెప్పారు. ప్రకాశం జిల్లా దర్శి గ్రామానికి చెందిన ఉగ్ర ఆదినారాయణను రూ.9 లక్షలు అప్పు ఇవ్వకపోవడంతో.. నాగమల్లేశ్వరరావు 2018లో నిందితుడు రాజశేఖర్‌రెడ్డి, సురేష్, మన్యం కోటేశ్వరరావుతో కిడ్నాప్ చేసి అద్దంకి తీసుకొచ్చి హతమార్చినట్లు దర్శి పోలీస్ స్టేషన్లో కేసు నమోదయిందని తెలిపారు. నిందితుడు బెయిల్‌పై వచ్చి పల్నాడు జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఏడు చోరీలకు పాల్పడినట్లు వెల్లడించారు. తాళాలు వేసి ఉన్న ఇళ్లే లక్ష్యంగా ఇనుప రాడ్డుతో బీరువాలను పగలగొట్టి బంగారం, వెండి వస్తువులను దోచుకెళ్లేవాడని తెలిపారు. గతేడాది ఫిబ్రవరి 1న మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో మెయిన్‌రోడ్డులో ఉన్న ఇంటిలో 350 గ్రాముల బంగారం, వెండి దొంగలించాడని వెల్లడించారు. వాటిని అమ్మడానికి తీసుకెళ్తుండగా.. గురువారం ఉదయం 10 గంటల సమయంలో మండలంలోని రావిపాడు గ్రామ శివారులో రూరల్ సీఐ రామకృష్ణ అరెస్టు చేసినట్లు తెలిపారు. డీఎస్పీ నాగేశ్వరరావు, రూరల్ సీఐలు రామకృష్ణ, చిలుకూరుపేట సుబ్బారాయుడు, ఎస్సైలు అనిల్ కుమార్, కిషోర్, అశోక్, ఫాతిమాల నేతృత్వంలో క్రైమ్ పార్టీ సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం చాకచక్యంగా నిందితుడిని అరెస్ట్ చేయడం లో ప్రతిభ కనపరిచారు. వీరిని అభినందించి పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు రివార్డులు ప్రకటించారు.

సిబ్బందికి అభినందనలు..

పల్నాడు జిల్లా పోలీసులు కేసులను అత్యంత పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి.. పటిష్టంగా అభియోగపత్రాలు దాఖలు చేసి ఎనిమిది నెలల వ్యవధిలో నిందితులపై సమర్థంగా నేరాలు నిరూపించారు. ఆరు కేసుల్లో జీవిత ఖైదు, ఒక కేసులో మరణశిక్ష, ఒక పోక్సో కేసులో సుదీర్ఘ జైలు శిక్ష విధించేలా పోలీసులు కోర్టు మానిటరింగ్ సిస్టంతో కృషి చేశారని అభినందించారు. నరసరావుపేట, గురజాల డీఎస్పీలు నాగేశ్వరరావు జగదీష్ పాల్గొన్నారు.

రాజధాని రైతులకు ప్లాట్ల కేటాయింపు

తుళ్లూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ప్రజా రాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన 15 గ్రామాలకు చెందిన 116 మంది రైతులకు గురువారం విజయవాడలోని ఏపీ సీఆర్‌డీఏ కార్యాలయంలో ఈ-లాటరీ విధానంలో 294 రిటర్నబుల్ ప్లాట్లను కేటాయించారు. వీటిలో 197 నివాస ప్లాట్లు కాగా 97 వాణిజ్య ప్లాట్లు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కృష్ణాయపాలెం, నవులూరు 1, 2, కురగల్లు 1, 2, నిడమర్రు 1, 2, పెనుమాక గ్రామ రైతులకు ఈ లాటరీ నిర్వహించగా, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తుళ్లూరు 1, 2, నెక్కల్లు, అనంతవరం, రాయపూడి 1, 2, కొండమరాజుపాలెం, శాఖమూరు, వెంకటపాలెం, వెలగపూడి, మందడం 1, 2, పిచ్చుకలపాలెం గ్రామ రైతులకు ఈ లాటరీ విధానంలో ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టం ద్వారా ప్లాట్లను కేటాయించడం జరిగింది. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులకు సీఆర్‌డీఏ అధికారులు ప్రొవిజినల్ సర్టిఫికెట్లు అందజేశారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ల్యాండ్ అక్విజేషన్) ఎస్ఎస్‌వీ వసంత రాయుడు మాట్లాడుతూ ప్లాట్లు పొందిన రైతులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు. ప్లాట్లు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఎలాంటి రుసుం వసూలు చేయబడదన్నారు.

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

పెదకాకాని, జూన్ 5(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి సింహాచలం అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో గురువారం జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్త ప్రాణ కోటికి నష్టం కలిగించే భూతాపాన్ని అరికట్టడానికి మొక్కలు నాటడం ఒక్కటే పరిష్కారమని తెలిపారు. అనంతరం పర్యావరణ విభాగం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో వివిధ దేశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులతో కలసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ విభాగాధిపతి ఆచార్య ఏవీ వీఎస్ స్వామి, ఛైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఆచార్య బ్రహ్మాజీరావు, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూ దూరవిద్య డిగ్రీ ఫలితాల విడుదల

పెదకాకాని, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం ఆధ్వర్యంలో ఈ ఏడాది మేలో జరిగిన డిగ్రీ ఆరవ సెమిస్టర్ ఫలితాలను వర్సిటీ ఉపకులపతి ఆచార్య కే గంగాధరరావు, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం గురువారం విడుదల చేశారు. బీఏ, బీకాం, బీబీఎ ఆరవ సెమిస్టర్ పరీక్షలకు 6220 మంది విద్యార్థులు హాజరు కాగా 6143 మంది ఉత్తీర్ణ సాధించారు. కార్యక్రమంలో దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు. పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య దిట్టకవి రామచంద్రన్, డిప్యూటీ రిజిస్టర్ సయ్యద్ జైలుద్దీన్, అసిస్టెంట్ రిజిస్టర్ కృష్ణవేణి, సూపరింటెండెంట్ జె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


స్వదేశాగమన శుభాకాంక్షలు
ఈజిప్ట్ దేశంలో జరిగిన ఆపరేషన్ సింధూర్ కార్యక్రమంలో పాల్గొన్న నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయులు గారు
ఇథియోఫియా దేశంలో జరిగిన ఆపరేషన్ సింధూర్ కార్యక్రమంలో పాల్గొన్న నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయులు గారు
ఖతార్ దేశంలో జరిగిన ఆపరేషన్ సింధూర్ కార్యక్రమంలో పాల్గొన్న నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయులు గారు
సౌత్ ఆఫ్రికా దేశంలో జరిగిన ఆపరేషన్ సింధూర్ కార్యక్రమంలో పాల్గొన్న నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీ లావు కృష్ణదేవరాయులు గారు
ఉగ్రవాదాన్ని అరికట్టే భారత్ ఉక్కు సంకల్పాన్ని,
పాక్ దుశ్చర్యను తిప్పి కొట్టిన సైన్యపు పోరాట పటిమను,
'ఆపరేషన్ సింధూర్' విజయాన్ని చాటి చెప్పేందుకు
కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రపంచ యాత్రలో భాగంగా,
సౌతాఫ్రికా, ఈజిప్ట్, ఇథియోపియా, ఖతార్ దేశాల్లో పర్యటించి
దేశ ఖ్యాతిని చాటి చెప్పిన మన పల్నాటి ముద్దుబిడ్డ,
మా యంగ్ అండ్ డైనమిక్ ఎంపీ, టిడిపి ఫ్లోర్ లీడర్,
ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఛైర్మన్
శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయులు గారు
విదేశీ పర్యటన ముగించుకొని తిరిగి వస్తున్న సందర్భంగా వారికి
మా స్వాగత సుమాంజలి
కందుల శ్రీనివాసరావు- మాధవి
గురజాల నియోజకవర్గం - పిడుగురాళ్ళ
లైఫ్ టైం టిడిపి సభ్యులు

బీమాతో కుటుంబాలకు ఆర్థిక భరోసా

● ఎస్‌బీఐ ఆర్ఎం పి.రవికుమార్



రూ.40 లక్షల నగదు చెక్కును అందజేస్తున్న ఎస్‌బీఐ ఆర్ఎం పి.రవికుమార్

రెంటచింతల, జూన్ 5(ఆంధ్రజ్యోతి): బీమాతో కుటుంబాలకు ఆర్థిక భరోసా ఉంటుందని ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ పి.రవికుమార్ అన్నారు. గురువారం రెంటచింతలలోని ఎస్‌బీఐ బ్యాంక్ ఆవరణలో రూ.40లక్షల విలువైన ప్రమాద బీమా చెక్కును అందచేశారు. మేనేజర్ ఎన్.అంజనేయులు నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్ఎం మాట్లాడుతూ కిందటేడాది నవంబర్ 18న నీలా సత్యనారాయణ, పద్మావతి కృష్ణానదిలో పడి ప్రాణాలు కోల్పోయారన్నారు. వారిద్దరి మీద ఏడాదికి రూ.2వేలు బీమా నగదు చెల్లించేవారన్నారు. నేడు వారి కుమారుడు ఎన్.గోపినాథ్‌కు ఎస్‌బీఐ రూ.40లక్షల చెక్కును అందజేస్తుందన్నారు. అలాగే మూలి గీతారెడ్డికి పీఎంఈజీపీ పథకం కింద రూ.10లక్షల చెక్కును ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఈ మేనేజర్ చిన్న సోమయ్య, ఎస్‌బీఐ జనరల్ బీడీఎంఎస్ బి.రామకృష్ణ, ఎస్ అబ్దుల్‌సలాం, కిషోర్, కోటయ్య, మద్దిరాల కృష్ణారెడ్డి, నాళం పెదబాబు, టీడీపీకి చెందిన గొంటు సుమంత్‌రెడ్డి, రాయపరెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్‌కు జంగా సన్మానం



మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ సిద్ధమ్మను సన్మానిస్తున్న జంగా

మాచర్ల రూరల్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మాచర్ల మున్సిపల్ వైస్‌ఛైర్‌పర్సన్ యర్రాకుల సిద్ధమ్మ సిద్ధయ్య యాదవ్‌ను ఎమ్మెల్సీ, టీటీడీ సభ్యుడు జంగా కృష్ణమూర్తి సన్మానించారు. గురువారం పట్టణంలోని ఆమె గృహానికి చేరుకొని ఆమెను అభినందిస్తూ భార్యాభర్తలను దుశ్శాలువలతో సన్మానించారు.



యార్డు పాలకవర్గ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా

రైతులకు కూటమి ప్రభుత్వంతోనే మేలు

● యార్డు పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి రూరల్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): రైతులకు అన్ని విధాలా మేలుచేసేది కూటమి ప్రభుత్వమేనని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి ఏఎంసీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం యార్డులో జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలకవర్గ సభ్యులు రైతులకు మేలు చేసేలా పని చేయాలన్నారు. వ్యవసాయ శాఖ, యార్డు ద్వారా రైతులకు లభించే సబ్సిడీలను, యంత్రాలను, యంత్ర పరికరాలను అందించాలన్నారు. ముందుగా పాలకవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. యార్డు ఆవరణలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సత్తెనపల్లి మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు, యార్డు అధికారులు పాల్గొన్నారు.

మంత్రి సత్యకుమార్‌కు ఘన స్వాగతం



మంత్రి సత్యకుమార్‌కు జ్ఞాపికను అందజేస్తున్న రాజశేఖరరెడ్డి

రెంటచింతల, జూన్ 5(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అన్ని పథకాలను అమలు చేసి పేద ప్రజలకు చేరువవుతుందని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. గురువారం రెంటచింతల విచ్చేసిన ఆయనకు గ్రామంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన పాతతరం బీజేపీ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టుల భర్తీకి చర్యలు చేపడతామన్నారు. నిలిచిపోయిన గోలి పీహెచ్‌సీ నిర్మాణానికి సంబంధించి పరిశీలించి న్యాయం చేస్తామన్నారు. మంత్రి వెంట ఎమ్మెల్సీ మాధవ్‌తోపాటు మా చర్ల అసెంబ్లీ కన్వీనర్ జి.నాసరయ్య, పుల్లారెడ్డి, పాశం మట్టారెడ్డి, నాసరయ్య, పోకూరి కాశీపతి, రాజశేఖరరెడ్డి, పీవీ నరసయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు బోయ నాగిరెడ్డి ఉన్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

దాచేపల్లి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): దాచేపల్లి నగర పంచాయతీలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం, 7, 8, 9 తరగతుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ రవి కుమార్ తెలిపారు. ఈ నెల 5వ తేదీ నుంచి 20వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 24వ తేదీన అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించి మెరిట్, రిజర్వేషన్ ఆధారంగా ప్రవేశం కల్పిస్తామని ప్రిన్సిపాల్ రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పరిసర గ్రామాల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

వైభవంగా కలశ ప్రతిష్ఠ

పిడుగురాళ్ల, జూన్ 5(ఆంధ్రజ్యోతి): స్థానిక నాగులగుడి దేవస్థానం రాజగోపుర కలశ ప్రతిష్ఠ మహోత్సవం, 15వ వార్షికోత్సవం గురువారం వైభవంగా జరిగింది. మల్లాది వెంకట రామనాథశర్మ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా హోమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పట్టణ ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కలశ ప్రతిష్ఠ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దేవస్థానం అధ్యక్షుడు గుదె నాగసతీష్, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

నేడు జూలకల్లులో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

జూలకల్లు గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి దేవాలయ, జీవధ్వజ దేశమ్మ తల్లి, సోమరాజు, వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివారి విగ్రహ పునఃప్రతిష్ఠా మహోత్సవం శుక్రవారం ఉదయం 7.49 నిమిషాలకు జరుగనున్నదని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాచర్లటౌన్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 11కేవీ ఫీడర్ రెక్టిఫికేషన్ పనులు నిమిత్తం శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆ శాఖ పట్టణ ఏఈ కోటేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని రైల్వే ట్రాక్, ఆర్అండ్‌బీ, రిజిస్ట్రార్ కార్యాలయం, బస్టాండ్, రామాటాకీస్ లైన్, జెండాచెట్టు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు.

దుర్గిలో...

దుర్గి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మవరం 11కేవీ ఫీడర్‌లో మరమ్మతుల నిమిత్తం ధర్మవరం గ్రామంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ శ్రీశైలం తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

● జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ కల్యాణ్



మొక్కలు నాటుతున్న న్యాయాధికారి శ్రీనివాస్ కల్యాణ్



కారంపూడి: శ్రీచక్ర సిమెంట్ కర్మాగారంలో పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తున్న సిబ్బంది



గురజాల: మొక్కలు నాటుతున్న న్యాయాధికారులు, న్యాయవాదులు

మాచర్లటౌన్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని మాచర్ల జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు న్యాయాధికారి శ్రీనివాస్ కల్యాణ్ కోరారు. గురువారం పట్టణంలోని శ్రీశైలం రోడ్డులోగల నగరవనంలో మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యాన నిర్వహించిన పర్యావరణ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. అనంతరం నగరవనంలో మొక్కలను నాటారు. ఫారెస్ట్ రేంజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ నగరవనంలో అనేక మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నామన్నారు. అటవీప్రాంతాల్లో జంతువుల కోసం నీటి తొట్టిలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్, మెట్టు గోవిందరెడ్డి, గుంజే వరప్రసాద్, జేసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీపీ సిమెంట్స్ ఆధ్వర్యాన..

కేసీపీ సిమెంట్స్ ఫ్యాక్టరీ ఆధ్వర్యాన మైనింగ్ ప్రాంతంలో 500 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కేసీపీ జీఎం వి.వెంకటరమణ, కేసీపీ సమస్థితి కోఆర్డినేటర్ సుశీల పాల్గొన్నారు.

● మాచర్ల రూరల్: మండలంలోని విజయపురిసౌత్ నాగార్జునసాగర్ కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో అధికారులు పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యుత్ కేంద్రం ఈఈ సీహెచ్ అప్పాజీ ఆధ్వర్యాన 100 మొక్కలను నాటా రు. కార్యక్రమంలో డిప్యూటీ ఈఈలు రాజారెడ్డి, ఎండీ అక్బర్, జి.రామకృష్ణ, బి.మోహన్‌బాబు, ఏఎస్ఐ సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పుడమి పరవశించాలి: విద్యుత్ ప్రాజెక్టు ఎస్ఈ

రెంటచింతల, జూన్ 5(ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో ఎస్ఈ కె.వెంకటరమణ, రైట్‌బ్యాంక్ ఈఈ అప్పాజీతో కలిసి మొక్కలు నాటారు. అలాగే మండల పరిషత్, ఏపీ జెన్కో కార్యాలయాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఈఈలు సుబ్రహ్మణ్యం, నాగరాజు, ఎంపీడీవో కె.సరోజనిదేవి, ఎంఈవో శివనాగేశ్వరరావు, టీడీపీ టౌన్, మండల అధ్యక్షులు రాజారెడ్డి, అబ్బిరెడ్డి, సుమంత్‌రెడ్డి, రామకృష్ణ, ప్రభురాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

● కారంపూడి: కారంపూడి మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, పొలాల్లో నీటికుంటల వద్ద మొక్కలు నాటారు. కారంపూడిలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఉపఎంపీపీ గాడిపర్తి రమాదేవి పూర్ణయ్య, వేపకంపల్లిలో బొల్నేడి శ్రీను, గాదెవారిపల్లెలో బ్రహ్మారెడ్డి, చిన అంజనేయులు, శ్రీను ఆధ్వర్యాన మొక్కలను నాటారు. కార్యక్రమంలో దొడ్డా వెంకటనారాయణ, నర్సింగ నాగేశ్వరరావు, శివకుమార్, రవీంద్ర, కోటేశ్వరరావు నాయక్, రామరాజు, వెంకటరమణ, బాలరాజు, నాగేశ్వరరావు, శివకృష్ణ, సుబ్బారావు పాల్గొన్నారు. శ్రీచక్ర సిమెంట్స్ కర్మాగారంలోనూ ప్లాంట్ ఇన్‌చార్జి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యాన మొక్కలు నాటారు. ఉద్యోగులు పాల్గొన్నారు.

● దుర్గి: దుర్గిలోని కేజీబీవీలోఎంపీపీ యేచూరి సునీతసాయిశంకర్ ఆధ్వర్యాన మొక్కలు నాటారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

● గురజాలటౌన్: పట్టణంలోని కోర్టు ఆవరణలో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సులో పదో అదనపు జిల్లా న్యాయాధికారి ప్రియదర్శిని మాట్లాడారు. అనంతరం మొక్కలను నాటారు. కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అలేఖ్య, కోటా శ్రీనివాసరావు, మందపాటి శ్రీనివాసరెడ్డి, శానంపూడి వెంకటేశ్వరరెడ్డి, యతిరాజు వెంకటేశ్వర్లు, హనుమంతురావు పాల్గొన్నారు.

మొక్కలు పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

● ఎక్సైజ్ సీఐ టీ తులసీ



క్రోసూరు: అందుకూరులో మొక్క నాటుతున్న ఎంపీడీవో రవికుమార్



పెదకూరపాడులో మొక్కలు నాటుతున్న తహసీల్దార్ ధనలక్ష్మి

క్రోసూరు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మొక్కల పెంపకంతోనే పర్యావరణం పరిరక్షింపబడుతుందని ఎక్సైజ్ సీఐ టీ తులసీ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా క్రోసూరు ఎక్సైజ్‌స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలసి ఆమె మొక్కలు నాటారు. పర్యావరణ విధ్వంసమే సకల అనర్థాలకు మూలం అన్నారు. అందుకూరులోని నీటికుంటల వద్ద ఎంపీడీవో జీ రవికుమార్ మొక్కలు నాటారు. ఉపాధి పథకంలో భాగంగా మొక్కల పెంపకాన్ని కూడా చేరుస్తున్నట్లు తెలిపారు. ఈవోపీఆర్‌డీ జీ శ్రీనివాసరావు, తాళ్ళూరి వాసు పాల్గొన్నారు. శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి వీరాంజమ్మ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

● పెదకూరపాడు: పచ్చదనం, పరిరక్షణ మీదనే భవిష్యత్ మనుగడ ఆధారపడి ఉందని తహసీల్దార్ నీలి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని బుచ్చయ్యపాలెం పోలేరమ్మతల్లి గుడి ప్రాంగణంలో నెహ్రూ యువకేంద్రం సౌజన్యంతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి భాష్యం అంజనేయులు, పరుచూరి పూర్ణచంద్రరరావు, పాలడుగు శ్రీధర్, పరుచూరి రవి, సంద్ర పూర్ణచంద్రరరావు, పరుచూరి శివ రామప్రసాదు, వేమవరపు యలమంద తదితరులు పాల్గొన్నారు.

● అచ్చంపేట: అచ్చంపేటలో ఉపాధి పథకం కింద పర్యావరణ మహోత్సవాన్ని టీడీపీ నాయకులు ప్రారంభించారు. చెరువు చుట్టూ మొక్కలను నాటారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం వద్ద మొక్కలను నాటారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, ఎంపీడీవో శ్రీనివాస్, డీసీ ఛైర్మన్ పసుపులేటి పాపిరెడ్డి, వెనిగండ్ల కోటయ్య, గంధం కోటేశ్వరరావు, టి.అంజనేయులు, ఏపీవో వెంకటేశ్వర్లు, రాయిడి శ్రీనివాసరావు, కోట చంటి తదితరులు పాల్గొన్నారు.

● అమరావతి: ప్రపంచ పర్యావరణ దినోత్సవం లేమల్లె గ్రామంలో జరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ ఎం హనుమంతరావు, ఎంపీడీఓ పార్వతి, అటవీశాఖ అధికారి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రమేష్, స్థానిక నాయకులు మొక్కలు నాటారు.

● బెల్లంకొండ: బెల్లంకొండ ఆయుర్వేద వైద్యశాల సమీపంలో మొక్కలు జిల్లా నీటియాజమాన్య సంస్థ అధికారి బెల్లంకొండ రవీంద్రనాయక్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరావు, అబ్దుల్ సునీల, నాగమణి, వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలందిస్తాం

● ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ సురేష్‌రెడ్డి



మాట్లాడుతున్న ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ సురేష్‌రెడ్డి

మాచర్ల రూరల్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు, కార్మికుల సంక్షేమం కోసం అవసరమైన చర్యలను కూటమి ప్రభుత్వం తీసుకుంటున్నట్లు ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఆర్టీసీ గ్యారేజీని, బస్టాండ్ ఆవరణను ఆయన తనిఖీ చేశారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్యారేజీలో మొక్కలు నాటి కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. మరుగుదొడ్ల మరమ్మతులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులతో మాట్లాడి తాగునీరు అందుబాటులో లేదని, మరుగుదొడ్లు సరిగాలేవని గుర్తించినట్లు తెలిపారు. అనంతరం డీఎం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో రహదారుల గుంతల వల్ల 15 ఏళ్లు సేవలందించాల్సిన బస్సులు పదేళ్లకే మూలనపడ్డాయన్నారు. ఆర్టీసీని అడ్డం పెట్టి తెచ్చిన నిధులను ప్రభుత్వం ఇతర అవసరాలకు వాడడంతో రిటైర్డ్ కార్మికులకు సకాలంలో బెనిఫిట్స్ ఇవ్వలేకపోతున్నట్లు వెల్లడించారు. 950 పాతబస్సుల స్థానంలో నూతన బస్సులను తీసుకున్నట్లు చెప్పారు. గతంలో మాదిరిగా టాయిలెట్స్ బస్సుల క్లీనింగ్ నిర్వహణ డిపో మేనేజర్ పరిధిలో ఉంటే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. పోలీసులు కూడా తమ సిబ్బందితో కలిసి జాయింట్ ఆపరేషన్ చేస్తే ప్రయాణికులను అక్రమంగా తరలించే ఆటోలు, ఇతర వాహనాలను కట్టడి చేయవచ్చని తెలిపారు. డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి, బీజేపీ నేతలు పోకూరి కాశీపతి, ఓర్సు క్రాంతికుమార్, బోడ నాగిరెడ్డి, వంశీకృష్ణ, డిపో సిబ్బంది పాల్గొన్నారు.



భూమిని పరిశీలిస్తున్న తైవాన్ పారిశ్రామికవేత్తలు

ప్రభుత్వ భూమిని పరిశీలించిన తైవాన్ పారిశ్రామిక వేత్తలు

మాచర్ల రూరల్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని రాయవరం గ్రామంలో లెదర్ పార్కు ఏర్పాటుకు సర్వే నం.795బై3లో గల 155 ఎకరాల ప్రభుత్వ భూమిని తైవాన్ దేశానికి చెందిన ప్రైమ్ ఏషియా కంపెనీకి ప్రభుత్వం కేటాయించింది. ఈ మేరకు గురువారం ఆ కంపెనీకి చెందిన పారిశ్రామిక వేత్తలు తహసీల్దార్ బందెల కిరణ్‌కుమార్‌తో కలిసి సంబంధిత భూమిని పరిశీలించారు. భూమి పరిశ్రమలు నెలకొల్పేందుకు అనువుగా ఉందని, విద్యుత్ సౌకర్యం, నీటి సవతి, భూగర్భ జలాలు, రోడ్డు మార్గం తదితర విషయాలపై చర్చించారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు ఉపయోగించుకోవాలి

పెదకూరపాడు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు ఉపయోగించుకోవాలని కేంద్ర పొగాకు పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పీ వెంకటేశ్వర్లు అన్నారు. పెదకూరపాడులో గురువారం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం లాం ఫాం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం గంగాదేవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఏవో ఇంజం శాంతి, ఉద్యాన అధికారి శ్రీనిత్య, బీ జ్యోతి, పీ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ

దుర్గి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): దుర్గి జడ్పీహెచ్‌ఎస్‌లో గురువారం ఎంఈవో-2 బెంజిమెన్, ఎంపీపీ యేచూరి సునీతా సాయిశంకర్ ఆధ్వర్యాన మండల పరిధిలోని పాఠశాలలకు ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ నిర్వహించారు. ప్రస్తుతం మొదటి సెమిస్టర్ పుస్తకాలను మండలంలోని అన్ని పాఠశాలలకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత లింగా రమేష్, హెచ్ఎం కోటేశ్వరమ్మ, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

సత్తెనపల్లి రూరల్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీపీవో బీ లక్ష్మణరావు అన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నందిగామ గ్రామం సుప్రీం పంచాయతీ కింద ఎంపికైన సందర్భంగా గురువారం ఆయన గ్రామాన్ని సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి, ఐటీసీ రిసోర్స్‌పర్సన్ బొల్లయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదవారికి కొండంత అండ



పెదకూరపాడు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న పేదవారికి ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండ అని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. గుంటూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం సీఎంఆర్ఎఫ్ ద్వారా 40 మందికి రూ 30,18,619 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ నిరుపేదలు కూడా కార్పొరేట్ హాస్పటల్‌లో వైద్యం చేయించుకొని ఆ బిల్లులతో సీఎం సహాయనిధి పథకానికి దరఖాస్తు చేసుకుంటే చంద్రబాబునాయుడు సహాయం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్, తెలుగు రైతు జిల్లా ప్రధానకార్యదర్శి భాష్యం అంజనేయులు, పరుచూరి పూర్ణచంద్రరరావు, మక్కెన సాగర్, షేక్ ముంతాజ్, అమరావతి, అచ్చంపేట, క్రోసూరు మండలాల టీడీపీ అధ్యక్షులు మల్లాది విష్ణు, నందిగం అశీర్వాదం, బాషాపాల్గొన్నారు.

ఉత్సాహంగా వనమహోత్సవం



పిడుగురాళ్ల వాకింగ్ ట్రాక్ వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న కూటమి నేతలు, అధికారులు

పిడుగురాళ్ల, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వనమహోత్సవ కార్యక్రమం గురజాల నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గురువారం జరిగింది. పిడుగురాళ్ల చెరువు కట్టలోని వాకింగ్ ట్రాక్‌పై ఏఎంసి చైర్మన్ తురకా వీరస్వామి పట్టణ పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీను, వడ్డవల్లి సర్వేశ్వరరావు, సాంబశివరావు, కామిశెట్టి రమేష్, మున్సిపల్ డీఈ శ్రీనివాసరావు, పిల్లి చెన్నారావు, సయ్యద్ అమీర్‌అలి, వున్నం ఆంజనేయులు, ఎల్‌వీఆర్, సచివాలయ ఉద్యోగులు, వీఆర్ఓలు, మెప్మా సిబ్బంది మొక్కలు నాటారు.

● దాచేపల్లి: దాచేపల్లి నగర పంచాయతీ, గ్రామాల్లో వనమహోత్సవం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, రహదారుల వెంట మొక్కలను నాటారు. ఆయా కార్యక్రమాల్లో దాచేపల్లి నగర పంచాయతీ కమిషనర్ అప్పారావు, నెల్లూరి రామకోటయ్య, నెల్లూరి కోటయ్య, షేక్ జానయ్య, కోట శాయన్న, బొల్ల కిష్టారావు, మంచి ప్రశాంత్, సర్పంచ్ మీసాల బాబు, కోట మధు, తోట నాగేశ్వరరావు, జి.కావ్య తదితరులు పాల్గొన్నారు.

● మాచవరం: మండలంలోని అన్ని గ్రామాల్లో వనమహోత్సవం నిర్వహించారు. అటవీ శాఖ, ఉపాధి హామీ, పంచాయతీ రాజ్ తదితర శాఖల ఆధ్వర్యంలో అందరూ కలసి ఆయా గ్రామాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో ఫారెస్టు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ విజయలక్ష్మి, పలు ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

● సత్తెనపల్లి రూరల్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని నందిగామలో జరిగిన కార్యక్రమంలో ఐటీసీ రిసోర్స్‌పర్సన్ బొల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● సత్తెనపల్లి: మండల న్యాయసేవాధికార కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి వీ విజయకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు సత్తెనపల్లి టౌన్, పార్కు వద్ద న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో పారాలీగల్ వలంటీరు షేక్ ఖాజావలి, ముబారక్, వాకర్స్ పాల్గొన్నారు.

జంట హత్యల కేసులో నిందితులకు రిమాండ్



నిందితులను కోర్టులో హాజరుపరిచేందుకు తీసుకొచ్చిన పోలీసులు

మాచర్లటౌన్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామానికి చెందిన జెవిశెట్టి వెంకటేశ్వర్లు అలియాస్ మొద్దయ్య, అతని సోదరుడు కోటేశ్వరరావు హత్య కేసులో ఆరుగురు నిం దితులకు రిమాండ్ విధించడం జరిగింది. గురువారం మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో నిందితులు ఏ1 తోట వెంకట్రామయ్య, ఏ2 జెవిశెట్టి శ్రీనివాసరావు, ఏ3 తోట గురవయ్య, ఏ4 దొంగిరి నాగరాజు, ఏ5 తోట వెంకటేశ్వర్లు, ఏ9 గెల్లిపోగు విక్రమ్‌లను హాజరుపరుచగా న్యాయమూర్తి శ్రీనివాస్ కల్యాణ్ ఈ నెల 19 వరకు రిమాండ్ విధించారు. నిందితులను గురజాల సబ్‌జైల్‌కు తరలించారు. విజయపురిసౌత్ ఎస్ఐ షఫి, మాచర్ల రూరల్ ఎస్ఐ నరసింహ, పట్టణ సీఐ పచ్చిపాళ్ల ప్రభాకరరావు కోర్టు వద్ద బందోబస్తు నిర్వహించారు. నిందితులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మినీ వాహనంలో పోలీసు ఎస్కార్ట్‌తో గురజాల సబ్‌జైల్‌కు తరలించారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండకూడదు

● జిల్లా ఎస్ఈ డాక్టర్ పి.విజయకుమార్



గుండ్లపల్లి సబ్ స్టేషన్‌లో మొక్క నాటుతున్న ఎస్ఈ పి.విజయకుమార్

నకరికల్లు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగిలే సిబ్బంది పని చేయాలని విద్యుత్ శాఖ పల్నాడు జిల్లా ఎస్ఈ డాక్టర్ పత్తిపాటి విజయకుమార్ ఆదేశాలు పేర్కొన్నారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నకరికల్లు, గుండ్లపల్లి సబ్‌స్టేషన్‌లలో మొక్కలు నాటి నీరు పోశారు. సబ్ స్టేషన్‌లను తనిఖీచేసి, అనంతరం మాట్లాడారు. వంద శాతం విద్యుత్ రెవెన్యూ వసూలుచేయాలని సిబ్బంది సూచించారు. ప్రతి నెలా రెండవ శనివారం లైన్‌మెయింటెనెన్స్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. నూతన సర్వీసులను విద్యుత్ శాఖ ఉద్యోగులు వెంటనే మంజూరు చేయాలన్నారు. ప్రతి విద్యుత్ వినియోగదారుడు పీఎం సూర్య ఘర్ పథకాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. జూన్ 30లోగా 50 శాతం రాయితీతో అదనపు లోడును క్రమబద్ధీకరించుకునే అంశంపై వినియోగదారులకు విద్యుత్ శాఖ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. సమీక్షలో నకరికల్లు ఏఈఈ షేక్ గౌస్, సిబ్బంది పాల్గొన్నారు.

దేచవరం ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలు

నకరికల్లు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): దేచవరం మోడల్ స్కూల్‌లో 6వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు రెండో విడత ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు అవకాశం కల్పించినట్లు ప్రిన్సిపల్ కె.వేళాంగిని మేరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే 7, 8, 9 తరగతుల్లో మిగిలిన సీట్లకు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏపీఎంఎస్.ఏపీటీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్‌లో సంప్రదించాలన్నారు.



డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు, డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే కన్నా

డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్‌లను కలసిన ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్‌లుగా నియమించిన మక్కెన మల్లికార్జునరావు, వడ్రాణం హరిబాబులను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ గురువారం ఆయా బ్యాంకుల కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. బ్యాంకుల ద్వారా రైతులకు మెరుగైన సేవలందించాలని, రైతాంగ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి ఎమ్మెల్యే సన్మానించారు. ఎమ్మెల్యే కన్నాను కూడా మక్కెన మల్లికార్జునరావు, హరిబాబులు పూలమాలలతో సన్మానించారు. ఆయన వెంట నియోజకవర్గ టీడీపీ నాయకులు ఉన్నారు.

ఏపీఎస్పీ కానిస్టేబుల్ ఆత్మహత్య

అద్దంకి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని శాంతినగర్ వద్ద సరిగతోటలోని మృతదేహం ఏపీఎస్పీ కానిస్టేబుల్ మందుల మౌలాలీ(27)గా పోలీసులు గుర్తించారు. సీఐ సుబ్బరాజు కథనం మేరకు.. పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం విప్పర్లకు చెందిన మందుల మౌలాలి వెంకటగిరి ఏపీఎస్పీలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. 2024లో గుంటూరుకు చెందిన ఫాతిమాతో వివాహం జరిగింది. వివాహం జరిగిన తర్వాత దంపతుల మధ్య మనస్పర్థలు వచ్చాయి. దీంతో ఫాతిమా గుంటూరులోనే ఉంటుంది. వెంకటగిరి వెళ్తున్నానని మౌలాలీ ఆదివారం విప్పర్లలోని కుటుంబసభ్యులకు చెప్పి స్కూటీపై బయలుదేరాడు. అద్దంకి మండలం శాంతినగర్ వద్దకు సాయంత్రం సమయంలో వచ్చి స్కూటీని నామ్ రోడ్డు వెంబడి ఉన్న బడ్డీ కొట్టు వద్ద ఆపి సమీపంలోని తోట లోపలకు వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం తోటలోని చెట్టుకు వెలాడుతన్న మృతదేహాన్ని గుర్తించిన రైతు పోలీసులకు సమాచారం అందించారు. తొలుత గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదుచేశారు. అనంతరం స్కూటీని గుర్తించి అందులో ఉన్న పత్రాల ఆధారంగా మృతుడు మౌలాలిగా గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. భార్యతో విభేదాలతో మౌలాలీ ఆత్మహత్యకు చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

యోగా డేను జయప్రదం చేయాలి

సత్తెనపల్లి రూరల్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ఈనెల 21న జరిగే యోగా దినోత్సవాన్ని ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ యలవర్తిపాటి షేక్ జైభూన్‌బీ అన్నారు. గురువారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం మెగా డీఎస్సీ

● ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీ నిర్వహణ కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిరుద్యోగులకు న్యాయంచేస్తామన్న వాగ్దానాన్ని సాధ్యంచేసిన ఘనత సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లదే నని వివరించారు. మంత్రి లోకేశ్ దూరదృష్టి, ప్రణాళికతో ఆగస్టు నాటికి 16,347మంది కొత్త ఉపాధ్యాయులు విధుల్లో చేరనున్నారని తెలిపారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

బనకచర్ల ప్రాజెక్టుపై సర్వే

బొల్లాపల్లి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేమిడిచర్ల, గుమ్మనంపాడు, మేళ్ళవాగు గ్రామాల్లోని బనకచర్ల ప్రాజెక్టుపై ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో ఆర్థిక నియంత్రణ, పలు అంశాలను సర్వేలో పేర్కొన్నారు. సర్వేలో శివ కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

సంతగుడిపాడులో టీడీపీ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే చదలవాడ

రొంపిచర్ల, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సంతగుడిపాడులో తెలుగుదేశం పార్టీ జెండాను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం ప్రజలు సంతోషంతో ఉన్నారన్నారు. ఒక దాని తరువాత ఒకటి పథకాలను అమలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు పల్లెల నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గాడిపర్తి సురేష్ పాల్గొన్నారు.

ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరాలు

రొంపిచర్ల, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సంతగుడిపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగిసినట్టు ఇన్‌చార్జ్ గ్రంథాలయ అధికారి వెంకట్రావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. విద్యార్థులతో పుస్తక పఠనం చేయించారు.

పలు గ్రామాల్లో ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

ఈపూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ఈపూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బ్రిడ్జి తండా, బోడిపాలెం తండా, ఇనమెడ తండా, గండిగనుముల గ్రామాలలో వినుకొండ, ఈపూరు సీఐలు శ్రీనివాసరావు, డీ వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నాటుసారాయి రహిత గ్రామాలుగా గుర్తించేందుకు గ్రామ కమిటీల్లో తీర్మానం చేశారన్నారు. పాత కేసులు ఉన్న వారిని తహసీల్దారు వద్ద బైండోవర్ చేసినట్లు తెలిపారు.

వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

రొంపిచర్ల, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కర్లకుంటలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. మూడు రోజుల నుంచి పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. స్వామివారిని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, డాక్టర్ కడియాల లలితసాగర్, పలువురు రాజకీయ నాయకులు దర్శించుకున్నారు. ప్రతిష్ఠా మహోత్సవ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రతిభా పురస్కారానికి కొత్త రఘురామయ్య జూనియర్ కళాశాల విద్యార్థి ఎంపిక

నరసరావుపేట టౌన్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియెట్ ప్రతిభా పురస్కారం-2025కు కొత్త రఘురామయ్య జూనియర్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన కొలుకుల పార్థీవ్ ఎంపికయ్యాడని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.గోపాలకృష్ణ గురువారం తెలిపారు. కొలుకుల పార్థీవ్‌ను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎం.ప్రేమ్‌చంద్, జాయింట్ సెక్రటరీ పాలడుగు శ్రీనివాసప్రసాద్, ట్రెజరర్ ఎం.అన్నపూర్ణమ్మ, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.



వృద్ధురాలికి ఇంటి వద్దనే బియ్యం పంపిణీ చేస్తున్న రేషన్ డీలర్లు

వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దనే రేషన్

బొల్లాపల్లి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటి వద్దే బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పేరూరుపాడులో డీలర్లు వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే వెళ్ళి రేషన్ సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు బొప్పూడి శ్రీనివాస్, బోడెపూడి రామలింగయ్య, కే బంగారయ్య, బోడెపూడి శ్రీను, తొర్లకొండ సురేష్, రేషన్ డీలర్లు శీలం ఐతన్న, షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, జూన్ 5, (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ విధిగా తప్పనిసరిగా మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను బతికించుకోవాలని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. స్థానిక జూనియర్ కాలేజి ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సం కార్యక్రమాన్ని కూటమి నాయకులతో కలిసి జీవీ ఆంజనేయులు గురువారం మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే విషయాన్ని గుర్తించాలన్నారు. కాలుష్యం బారి నుంచి తప్పించుకోవడానికి మొక్కల పెంపకమే ఏకైక మార్గమని సూచించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ వంటివి ఏమీ పట్టలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పరిస్థితిని మారుస్తున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు మొదటి నుంచి కూడా హరితాంధ్ర ప్రదేశ్ కోసం ప్రయత్నిస్తున్నారని గుర్తుచేశారు. అందులో భాగంగానే నేడు వన మహోత్సవం చేపట్టామని తెలిపారు. వైసీపీ పాలనలో ఎక్కడ పడితే అక్కడ ఏపుగా పెరిగిన చెట్లను నరికారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అటవీశాఖ సామాజిక వన నర్సరీలనూ పట్టించుకోలేదని పేర్కొన్నారు. నిర్వహణకు నిధులు ఇవ్వకుండా ప్రభుత్వ నర్సరీలను కళావిహీనంగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, జనసేన నాయకులు నాగశ్రీను రాయల్, బీజేపీ నాయకులు మేడమ్ రమేష్, మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ దస్తగిరి సతీమణి కౌన్సిలర్ షకీలా భేగం, లగడపాటి వెంకట్రావు, పత్తిపూర్ణ, దాసయ్య, ఇస్మాయిల్, కూటమి నాయకులు, మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



జూనియర్ కాలేజి గ్రౌండ్‌లో మొక్కలు నాటి, ప్రతిజ్ఞ చేస్తున్న చీఫ్‌విప్ జీవీ, కూటమి నాయకులు

● రొంపిచర్ల: మండలంలోని రొంపిచర్లలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ బండి నిర్మాల, ఎంపీడీవో మాధ్యూబాబు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీవో ప్రసాదు, ఏపీఎం సోమ శేఖర్ పాల్గొన్నారు.

● వినుకొండ: మండలంలోని శివాపురంలో ఈవోపీఆర్‌డీ సుందర్ ఆధ్వర్యలో గురువారం వనమహోత్స కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టు సంస్థ కో ఆర్డినేటర్ రత్నకుమార్. వెంకట సురేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

● నరసరావుపేట రూరల్: స్థానిక కేసానుపల్లిలోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవంపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.నాగమల్లేశ్వర రావు తెలిపారు.

● నర్సరావుపేటలోని జేఎన్‌టీయూ యూనివర్సిటీ కళాశాల ఆఫ్ ఇంజినీరింగ్‌లో బుధవారం విశ్వ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వృక్షార్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు, ప్రొఫెసర్ కె.శోభన్‌బాబు, అన్ని శాఖల విభాగాధిపతులు, బోధన, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

● నరసరావుపేట టౌన్:స్థానిక ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జీ నాగమల్లేశ్వరరావు, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్ కరీమ్ మొహీద్దీన్, ఎండీ మస్తాన్ షరీఫ్, ఎన్ఎస్ఎస్ పీవో హెచ్ గంగాధర్, వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

● ఈపూరు: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, ఏపీవో పుష్పరాజ్ అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో గురువారం వన మహోత్సవం జరిపారు. ఈ సందర్భంగా ముప్పాళ్ళ సచివాలయం వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ గోనుగుంట్ల శ్రీనివాసరావు, విడపలపాటి హనుమయ్య, టీపీ నారాయణ, పాపారావు, కోటి తదితరులు పాల్గొన్నారు.

● బొల్లాపల్లి: మండలంలోని మేళ్ళవాగు, మూగచింతలపాలెం, రావులాపురం గ్రామాల్లో ఎంపీడీవో పీ సీతారామయ్య ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సచివాలయాల వద్ద ప్రతిజ్ఞ నిర్వహించి ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● నూజెండ్ల: మొక్కలు నాటడం ద్వారా పర్యావరణం సమతుల్యత కాపాడబడి భావి తరాలకు మంచి జరుగుతుందని ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ బూసిరెడ్డి గురువారం అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ప్రభుత్వ అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ప్లానిటేషన్ మేనేజర్ శిరీష, డాక్టర్ పుష్పేందర్ కుమార్, ఏపీవో ఆంజనేయ రాజు, సర్పంచ్ వీర్ల వెంకట స్వామి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ పకడ్బందీగా నిర్వహించాలి

కలెక్టర్ అరుణ్‌బాబు

నరసరావుపేట టౌన్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో శుక్రవారం నుంచి ఈ నెల 30వ తేదీ వరకు జరగనున్న మెగా డీఎస్సీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్ష సెంటర్ల వద్ద మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ పీ అరుణ్‌బాబు ఆదేశించారు. గురువారం నరసరావుపేటలోని పల్నాడు కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో డీఎస్సీ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పీ అరుణ్‌బాబు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మూడు షిఫ్టులలో సుమారుగా 18,415మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారన్నారు. మారుమూల ప్రాంతాల నుంచి అభ్యర్థులకు అనువుగా బస్ సర్వీసులు ఏర్పాటు చేయాలని, అభ్యర్థులకు పరీక్షా కేంద్రాలు తెలిసేలా ప్రధాన కూడళ్ళలో సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ గుర్తింపుపొందిన కార్డులు అనుమతించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు కలర్ ఫొటోను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కంప్యూటర్ పరీక్ష అయినందున నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ఫస్ట్ ఎయిడ్ కిట్స్, 108 వాహనాలు అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లా యంత్రాంగం వలన ఏ ఒక్క అభ్యర్థి నష్టపోకుండా చూడాలన్నారు. చాలాకాలం తరువాత డీఎస్సీ నిర్వహించడం అభ్యర్థులకు మంచి అవకాశం అని చెప్పారు. పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్న పరీక్ష నిర్వహిస్తున్న ఐదు సెంటర్లు జొన్నలగడ్డ తిరుమల ఇంజనీరింగ్ కాలేజీ, యలమంద నరరావుపేట ఇంజనీరింగ్ కాలేజీ, పెట్లూరివారిపాలెం ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ, యలమంద నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజీ బ్లాక్-4, కేసానుపల్లి ఎంఎఎం మహిళా ఇంజనీరింగ్ కాలేజీ వద్ద ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. పరీక్ష ఉదయం 9.30 గంటల ఉంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఐదుమంది ప్రభుత్వ అధికారులను, ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డీఎస్సీ పరీక్షలకు సంబంధించి సమస్యల పరిష్కారానికి కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేసేలా కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారిని ఆదేశించారు. సమావేశంలో అడిషన్ ఎస్పీ జేవీ సంతోష్, జిల్లా రెవెన్యూ అధికారి మురళి, రెవెన్యూ డివిజనల్ అధికారి మధులత, జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ, ఇంజనీరింగ్ కళాశాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పీ అరుణ్‌బాబు, పక్కన అధికారులు



మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మురళీకృష్ణ యాదవ్, డైరెక్టర్లు

వినుకొండ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్‌గా మురళీ కృష్ణ యాదవ్ బాధ్యతల స్వీకారం

వినుకొండ టౌన్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): వినుకొండ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్‌గా మీసాల మురళీకృష్ణ యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. అలాగే వైస్ చైర్మన్‌గా కాళంగి శ్రీనివాసరావు, డైరెక్టర్లుగా భవనాశి ఏసమ్మ, బైరపునేని సీతమ్మ, గుండాల రాణి, కొమ్మ బసవమ్మ, ముల్లాది చిన్నమునలయ్య, సిద్దరపు ఫరీద్, తుమ్మ వెంకటకోటమ్మ, వడెతే బికారీ నాయక్, యాదాల సునీత, యద్దలపూడి ఝాన్సీ, కర్నాటి శ్రీనివాసరావు, పాలడుగు వెంకటేశ్వర్లు, టి.రామ్ శ్రీనివాసరావులతో మార్కెట్ యార్డు సెక్రటరీ కృష్ణానాయక్ గురువారం ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం యార్డు ఆవరణలో చైర్మన్ మురళీకృష్ణ యాదవ్ మొక్కలు నాటారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సభ్యులను కూటమి నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన పాలకవర్గ సభ్యులు ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో భారీఎత్తున ఊరేగింపుతో ప్రమాణ స్వీకార మహోత్సం ఏర్పాటు చేయనున్నట్లు పాలకవర్గం సభ్యులు తెలిపారు.

డీసీసీబీ చైర్మన్ మక్కెనకు ఎమ్మెల్సీ రాజశేఖర్ అభినందనలు

చిలకలూరిపేట, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): డీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన మక్కెన మల్లికార్జునరావును ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ గురువారం అభినందించారు. రైతులు తీవ్ర ఇబ్బందులలో ఉన్నారని, వారికి అండగా ఉండాలని, సకాలంలో తగిన రుణ సదుపాయాలు, ఎరువులు అందించాలని కోరారు. మక్కెనను కలిసి అభినందించిన వారిలో నాయుడు రమేష్, గడిపూడి దశరథరామయ్య, దొప్పలపూడి అప్పారావు, చాపలమడుగు రవి తదితరులున్నారు.



మక్కెనను అభినందిస్తున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

... చప్పిడి ఆంజనేయులు శుభాకాంక్షలు

వినుకొండ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): గుంటూరులోని జీడీసీసీ బ్యాంక్ ఆవరణలో గురువారం జీడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావును టీడీపీ యువ నాయకుడు, విజయ మాడ్యులర్స్ అధినేత చప్పిడి ఆంజనేయులు దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏజీపీ ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావు, టీడీపీ నేతలు మక్కెన మహేష్, ఆళ్ళ మన్నెయ్య, గీతాంజలి విద్యాసంస్థ డైరెక్టర్ కిషోర్, గీతమ్స్ విద్యాసంస్థ ప్రతినిధులు బాస్కర్‌రెడ్డి, జాస్తి నాని తదితరులు ఉన్నారు.



మక్కెనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న చప్పిడి ఆంజనేయులు, తదితరులు

ఈ విద్యా సంవత్సరం నుంచే ఎంబైపీసీ కోర్సు

● కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ ● ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన వసతులు

వినుకొండ టౌన్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచే నూతనంగా ఎంబైపీసీ కోర్సును ప్రవేశపెట్టడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ తెలిపారు. అంతే కాకుండా కళాశాలలో మెరుగైన వసతులు ఉన్నట్లు తెలిపారు. కళాశాలలో ఎంబైపీసీ కోర్సుతో పాటు ఒకేషనల్ కోర్సులు ఎంఎల్‌టీ, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్ కోర్సులతో పాటు జనరల్ కోర్సులైన ఎంపీసీ, బైపీసీ, హెచ్‌ఈసీ, సీఈసీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ వెల్లడించారు. నిష్ణాతులైన అధ్యాపకులతో గత సంవత్సరం బైపీసీలో షేక్ నాజిని 929 మార్కులు, అవినాష్ 941మార్కులతో రికార్డు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అలాగే ఈ విద్యాసంవత్సరం నుంచి కళాశాల ప్రారంభం నుంచి అన్ని కోర్సుల్లోని విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, బ్యాగులు కళాశాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఇంటర్ పూర్తిచేసుకున్న విద్యార్థులకు కళాశాలలో ఉచితంగా ఎంసెట్‌కు శిక్షణ, ఉచితంగా మెటీరియల్ అందిస్తున్నట్లు తెలిపారు. కళాశాల ప్రారంభం నుంచి, గతం కంటే భిన్నంగా సన్నబియ్యంతో మధ్యాహ్నం భోజనం పథకం ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామీణ విద్యార్థులకు ఉచిత బస్సు పాస్‌లు అందజేయన్నుట్లు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు శివశక్తి లీలా ఫౌండేష్, మల్బార్ గోల్డు డైమండ్ సంస్థల సౌజన్యంతో వేరు వేరుగా 10మంది విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

కూటమి ప్రభుత్వ అధికారంలోకి రావడంతో విద్యావ్యవస్థలో నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత కళాశాల విద్యావ్యవస్థలో సమూలన మార్పులు జరిగాయి. ప్రైవేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు ఏర్పాటు చేసింది. జూన్ 1 తేదీ నుంచి జూనియర్ కళాశాలను ప్రారంభించి, మొదటి రోజు నుంచే మధ్యాహ్న భోజన పథకం ప్రాంభించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వినుకొండ జూనియర్ కళాశాల్లో సీట్ల కోసం విద్యార్థులు క్యూకడుతున్నారు. గతంలో 450 మంది విద్యార్థులు ఉండగా నేడు 600 మందికి పైగా చేరవచ్చని కళాశాల అధ్యాపకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



విద్యార్థితో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ప్రభాకర్



గ్రామాలలో పర్యటించిన కేంద్ర అధికారుల బృందం

జలజీవన్ పురోగతిపై పరిశీలన

● లింగంగుంట్ల, బొప్పూడిలో కేంద్ర బృందం పర్యటన

చిలకలూరిపేట, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): జలజీవన్ మిషన్ పనుల పురోగతి, నాణ్యతలను గురువారం కేంద్ర బృందం పరిశీలించింది. ఆయా పనుల క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా ఢిల్లీ నుంచి వచ్చిన సెంట్రల్ నోడల్ ఆఫీసర్ లాల్‌చాందమ, టెక్నికల్ ఆఫీసర్ జగజిత్‌సింగ్ సోది మండలంలోని లింగంగుంట్ల, బొప్పూడి గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో తాగునీటి పథకం పనులను, నీటి సరఫరాను పరిశీలించారు. విలేజ్ వాటర్ అండ్ శానిటేషన్ కమిటీ విధివిధానాల పనితీరును, నీటి నాణ్యత పరీక్షలను పరిశీలించారు. వాటర్ గ్రిడ్ రెండో దశ ఆవశ్యకత గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామసభల్లో పాల్గొని గ్రామస్థుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ పర్యటనలో ఉమ్మడి గుంటూరు జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ కళ్యాణ్‌చక్రవర్తి, పల్నాడు జిల్లా ఈఈ అనంతరాజులు, డీఈ హరినాథ్‌బాబు, ఏఈ సూర్యతేజ, వర్క్‌ఇన్‌స్పెక్టర్ సోమయ్య, పంచాయతీ కార్యదర్శులు మాధవిలత, కుమార్‌రాజా, గ్రామ పెద్దలు తూబాటి కిశోర్, అంబటి సోంబాబు, గుంటు కోటేశ్వరావు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై న్యాయవిజ్ఞాన సదస్సు

నర్సరావుపేట లీగల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా గురువారం రాష్ట్ర జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు స్థానిక న్యాయస్థానం ఆవరణలో పర్యావరణ పరిరక్షణపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు సీనియర్ సివిల్ న్యాయాధికారి ఎం.లావణ్య మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యం కోసం మొక్కలు నాటాలన్నారు. వాటి సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. కాలుష్యాన్ని నివారించడం కోసం కృషి చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి సంరక్షించడంతోపాటు ప్లాస్టిక్ బ్యాగ్‌ల వాడకాన్ని నివారించాలన్నారు. అనంతరం న్యాయస్థాన భవనాల ఆవరణలో న్యాయాధికారి లావణ్య మొక్కలు నాటారు. కార్యక్రమంలో అదనపు జిల్లా కోర్టు ఏపీ దేశిరెడ్డి మల్లారెడ్డి, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పారా లీగల్ వలంటీర్లు, కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.



న్యాయస్థాన భవన ఆవరణలో మొక్కలు నాటుతున్న న్యాయ అధికారి లావణ్య



ప్రతిష్ఠించిన ఆంజనేయస్వామి, వినాయక, శీతలాంబ విగ్రహాలు

జగ్గాపురంలో ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠ

యడ్లపాడు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): యడ్లపాడు మండలం జగ్గాపురంలో పలు దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. బీసీ కాలనీకి సమీపంలో నిర్మించిన నూతన ఆలయంలో శ్రీసిద్ది గణపతి, ఆలయ ప్రాంగణంలో 20అడుగుల శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహాన్ని, గ్రామం నడిబొడ్డున గ్రామదేవత శీతలాంబ (బొడ్డురాయి), ఆలయ ఎదుట ధ్వజస్తంభం, గమిడిరాళ్లను ప్రతిష్ఠించారు. కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు కొండకావూరి అయ్యప్ప గురుకుల్ ఆధ్వర్యంలో రుత్విక్‌ల బృందం మూడు రోజులపాటు ఈ ప్రతిష్ఠా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బంధువులు, చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణంతోపాటు వీధులన్నీ కిటకిటలాడాయి. గ్రామంలో ఎటుచూసినా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా పదివేల మందికి అన్నసంతర్పణ చేశారు. ఈ సందర్భంగా ఎనికేపాడుకు చెందిన భక్త బృందం ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌లు స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

బొల్లాపల్లి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేమిడిచర్ల గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులతో ఆలయ నిర్మాణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బంధువుల రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు.



నూతన చైర్మన్ రాములు భాయిని సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

ఈపూరు వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

ఈపూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ఈపూరు వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన కమిటీ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఛైర్మన్ జరపల రాములుభాయి, వైస్‌చైర్మన్‌గా గోరంట్ల సత్యన్నారాయణ, సభ్యులుగా గుర్రం సుబ్బారావు, కే సుజాత, మందపాటి శంకరరావు, ముద్దా లక్ష్మి, నర్రా రాజేశ్వరి, పత్రా రిఫికా, పావులూరి సుజాత, ప్రత్తిపాటి నారాయణమ్మ, రాచమల్ల కొండలు, రాతలావత్తు హనుమంతురావు నాయక్, షేక్ ఖాశీం, సోమేపల్లి హనుమంతురావు, ఊట్ల పాపారావులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులను టీడీపీ సీనియర్ నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలశెట్టి బాలయ్య, ఐనాల కోటేశ్వరరావు ఘనంగా సన్మానించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన ఛైర్మన్ రాములు భాయి మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అందించే పథకాలను వారికి అందించేందుకు కృషి చేస్తామన్నారు.